అకాల వర్షం.. అపార నష్టం

- పలు మండలాల్లో ఈదురుగాలులు, వడగండ్ల వాన
- నేలవాలిన వరి పొలాలు, నిమ్మ, మామిడి తోటల్లో రాలిన కాయలు

వలిగొండ : అకాల వర్షాలు అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం రాత్రి కురిసిన ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షానికి మండలంలోని ఎం. తుర్కపెల్లి, వెల్వర్తి, మోగిలిపాక, రెడ్లరేపాక, అప్పారెడ్డిపల్లె, ఎం. తుర్కపల్లి, పహిల్వాన్ గ్రామాల్లో సుమారు 180 ఎకరాలలో వరి పొలాలు నెలకొరిగాయి. 60 ఎకరాల్లో మామిడితోటల్లో మా మి డి కాయలు రాలిపోయాయని అధికారులు తెలి పారు. పంటలు చేతికి వచ్చే సమయంలో కు రిసిన అ కాల వర్షానికి తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

చౌటుప్పల్ : మండలవ్యాప్తంగా ఆదివారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి చౌటుప్పల్, లింగోజిగూడెం, తాళ్లసింగారం, పంతంగి, రెడ్డిబావి, ఎస్.లింగోటం, జైకేసారం, నేలపట్ల, కుంట్లగూడెం, మందోళ్లగూడెం, చిన్నకొండూరు, పెద్దకొండూరు గ్రామాల్లో వరిపొలాలు, కూరగాయల తోటలు దెబ్బతిన్నాయి. పంట నష్టం వివరాలను సేకరిస్తున్నామని మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, హార్టికల్చర్ అధికారి కవిత తెలిపారు.

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి వరి చేలు దెబ్బతిన్నాయి. హాజీపూర్, మర్యాల, చౌదర్‌పల్లి, బోయిన్‌పల్లి గ్రామాల్లో పలువురు కూరగాయలకు నష్టం వాటిల్లింది.

రామన్నపేట: మండలంలోని సిరిపురం, వెల్లంకి, బోగారం, ఇంద్రపాలనగరం గ్రామాల్లో ఆదివారం వడగండ్ల వర్షం కురిసింద. దీంతో పోట్టదశలో ఉన్న వరిపంట చేలలో గింజలు రాలిపోయి తీవ్ర పంట నష్టం వాటిల్లింది.

మోటకొండూర్: మండలంలోని పలుగ్రామాల్లో ఆదివారం వడగండ్ల వాన కురిసింది. వర్షానికి ముత్తిరెడ్డిగూడెం, కొండాపూరం గ్రామాల్లో వరి పొలాలు, మామిడి తోటలు దెబ్బతిన్నాయి.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దోతిగూడెం గ్రామంలో ఆదివారం వడగండ్ల వాన కురిసింది. వడగండ్ల వర్షంతో పాక్షికంగా వరిపంట దెబ్బతింది.

మోత్కూరు : మండలంలోని వివిధ గ్రామాలలో గత రెండు రోజులుగా ఈదురు గాలులు, వడగండ్ల



మోటకొండూర్ : ముత్తిరెడ్డిగూడెంలో కురిసిన వడగండ్లు



చౌటుప్పల్ : పొలంలో రాలిన వడ్లు

వర్షాలతో పలు పంటలు దెబ్బతిన్నాయి. సుమారు 450 ఎకరాలలో వరి పైరు దెబ్బ తిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. మామిడి, నిమ్మ తోటల్లో కాయలు నేల రాలాయి. పలు గ్రామాల్లో ఆయిల్‌ఫామ్ మొక్కలు నేలకొరిగాయి. దెబ్బతిన్న పంటలను ఆదివారం ఏడీఏ వెంకటేశ్వర్‌రావు పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి కల్మూరి స్వప్న, ఏఈఓ గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పోసానికుంట, తుక్కాపురం, రహీంఖాన్‌పేట, రాయిపల్లి, సర్వేపల్లి, మొదుగుకుంట, మొరిపిరాల, కూరెల్ల, పల్లెపహడ్, తిమ్మాపురం గ్రామాల్లో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను ఆదివారం ఏడీఏ బి. వెంకటేశ్వరరావు, ఏఓ శిల్ప, ఆత్మకూరు(ఎం)సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పరిశీలించారు. వారి వెంట రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ పాల్గొన్నారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జన్నాయికోడె నగేష్ ఆదివారం ఆలేరు ఏడీఏ వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. మండలంలో 978 ఎకరాల్లో పంటలు నష్టం వాటిల్లినట్లు అధికారులు గుర్తించారు. సింగారం, మొరిపిరాల, తుర్కల రేపాకలో ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.



మోత్కూరు : అనాజిపురంలో నేల రాలిన మామిడి కాయలు



రామన్నపేట: సిరిపురంలో కురిసిన వడగండ్ల

గుండాల : మండలవ్యాప్తంగా శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి, ఈదురు గాలులకు వర్షానికి బండకొత్తపల్లి, వస్తాకొండూర్, పెద్దపడిశాల, వంగాల, తుర్కలశాపురం, పాచిల్ల గ్రామాల్లో పలు పంటలు దెబ్బతిన్నాయి. 4224 ఎకరాల వరి పంట, 8 ఎకరాల నిమ్మ తోట , 75 ఎకరాల్లో మామిడి, 3 ఎకరాల టమాట తోట ధ్వంసమైనట్లు అధికారులు అంచనా వేశారు. మండలంలోని పెద్ద పడిశాల గ్రామానికి చెందిన ఆకుల ఆంజనేయులు పౌల్ట్రీఫామ్ షెడ్ కూలి సుమారు 1200 కోడి పిల్లలు మృతి చెందాయి. సుమారుగా రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు.



ఆత్మకూరు(ఎం) : సింగారంలో కూలిన ఇల్లు

పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం

భువనగిరిటౌన్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని ఆదివారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాకి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు అనురాధ, నాగమణి, స్వరూప, లక్ష్మి, లత, సరిత ఉన్నారు.

మోత్కూరు : పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, సీఐటీయూ జిల్లా నాయకులు కూరెళ్ల రాములు, కూరెళ్ల నర్సింహ, కందుకూరి నర్సింహ, బొడిగె మల్లేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతిని ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి, నాయకులు బాలయ్య, మధార్, సాలయ్య, పాపయ్య, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.



చౌటుప్పల్ : మల్లు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట: తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, మాజీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం వర్ధంతిని ఆదివారం సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరాజ్యం చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, ఆనంద్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, కల్లూరి నగేష్, కందుల హనుమంతు, విజయభాస్కర్ పాల్గొన్నారు.

సేవే పరమావధిగా పనిచేయాలి : ఎమ్మెల్సీ

భువనగిరి : గ్రామ స్థాయిలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సేవే పరమావధిగా పనిచేయాలని ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి సూచించారు.అదివారం భువనగిరిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నరాల నిర్మల అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి ఆయన ము ఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాదారు. ఎమ్మెల్సీగా ఆరేళ్లలో రూ. 6కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసినట్లు చెప్పారు. రూ. 40లక్షలు సీసీ రోడ్ల, మిగిలిన నిధులు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి కేటాయించానన్నారు.

సమస్యల వెల్లువ

విద్యార్థులకు రవాణా చార్జీలు రావడం లేదని రామచంద్రపురం సర్పంచ్ భువనగిరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, చదువు చెప్పకుండా గంటల తరబడి ఫోన్లు మాట్లాడుతున్నారని రెండ్డినాయక్ తండా సర్పంచ్ మంజునాయక్ సభ దృష్టికి తీసుకువచ్చారు. కరోనా కేసులు పెరగకుండా చూడాలని తుక్కాపురం ఎంపీటీసీ మల్లేష్, ఉపాధిహామీ కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని కూనూరు ఎంపీటీసీ పాశం శివనాంద్ కోరారు. సర్పంచ్ మల్లికార్జున్ మాట్లాడుతూ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ డబ్బులు రావడం లేదని, 15వ ఆర్థిక సంఘం నిదులు అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి

కరెంట్ బిల్లులకు జమ చేసుకోవడంతో పంచాయతీ నిర్వహణ కష్టతరంగా మారిందన్నారు. ఇదిలా ఉండగా సమావేశానికి పలువురు బీఆర్ఎస్ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు గైర్హాజరయ్యారు.

ఎమ్మెల్సీకి సన్మానం..

ఈ నెలలో ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి పదవీ కాలం ముగియనుండడంతో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపీఓ అనురాధ దేవి, ఎంపీటీసీ కొండల్‌రెడ్డి, పారిజాత, సుజాత, సర్పంచ్‌లు నగేష్, శ్రీనివాస్,పద్మ, అనిత, మండ ల అధికారులు పావని, సైదులు, ప్రసాద్, నాగవర్ధన్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వాటర్ ప్లాంట్ ప్రారంభం

గుండాల : మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో బీర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఆ ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. అనంతరం వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీర్లా ఫౌండేషన్ వైస్ చైర్మన్ ఈరసరపు యాదగిరి గౌడ్, పీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, సర్పంచ్ రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, వైస్ చైర్మన్ యాదలక్ష్మి, మాజీ జడ్పీటీసీ కోలుకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్లకు నిధులు మంజూరు

యాదగిరిగుట్ట : ఆలేరు నియోజకవర్గంలోని ఆయా మండలాలకు నూతన బీటీ రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు నిధులు మంజూరైనట్లు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదగిరిగుట్ట మండలం మహబూబ్‌పేట నుంచి చిన్నకందుకూర్ మధిర బాపన్‌గూడెం వరకు రూ.3.60కోట్లు, రాయగిరి నుంచి మోత్కూర్ మీదుగా వలిగొండ వరకు వయా సర్వేపల్లి, మొగిలిపాకకు కనెక్టివిటీ కోసం రూ.2.70 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. సహకరించిన మంత్రులు జగదీశ్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వినతి

యాదగిరిగుట్ట : పట్టణంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని స్థానిక జర్నలిస్టులు ఆదివారం కలిసి విన్నవించారు. సీఎం కేసీఆర్ స్థానిక జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తానని గతంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని విప్ సునీత పేర్కొన్నారు. విప్ సునీతను కలిసిన వారిలో జర్నలిస్టులు రాయగిరి పాండు, యాదగిరిగౌడ్, సంపత్, గొట్టిపర్తి ఉపేందర్, లింగాల సుధాకర్, నరేందర్ ఉన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

భువనగిరిటౌన్ : వీఆర్ఏల జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జేఏసీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా రమేష్, కో చైర్మన్లుగా స్వామి, ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరి, అలీ, రాజు, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీలు..

భువనగిరి : మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ శాఖల నూతన కార్యవర్గాల ఎన్నుకున్నారు. అనంతారం గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎర్ర మహేష్, ప్రధాన కార్యదర్శి పండుగ వినయ్, తాజ్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఓరుగంటి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా బొమ్మరపు రామకృష్ణ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల కోర్ కమిటీ సభ్యులు పాశం శివనాండ్, కృష్ణారెడ్డి, వెంకటేశం,కృష్ణ, రాజు, అదినారాయణ పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలి

యాదగిరిగుట్ట: అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుచ్చిదాసు ఆశ్రమంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదిక అధ్యక్షుడు వంశ తిలక్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, డాక్టర్ నరేష్‌బాబు, ఆరోగ్య భారతి రాష్ట్ర ఉపాధ్యాక్షులు రంగాచార్యులు, వేదిక రాష్ట్ర మహిళ కన్వీనర్ రుక్మిణి, జిల్లా కన్వీనర్ బండిరాజుల శంకర్, అంబేద్కర్, శంకరానందగిరి స్వామి, వెంకటయ్య, అనిల్‌కుమార్, మత్స్యగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చావా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

వలిగొండ : చావా ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని టేకులసోమారం గ్రామంలో చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్ కె ఆస్పత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చేగురి భిక్షపతి, పారిశ్రామిక వేత్త చేగురి మల్లేశం, డాక్టర్ రాజ్ కుమార్,అజిమలాన్ బాబా, చేగురి యాదయ్య, పల్లె లింగ స్వామి, చేగురి దీపా,పవిత్ర,మోహన్,సాయి కుమార్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూల్చివేత పనుల పరిశీలన

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చివేస్తున్న ఇళ్లను, దుకాణాలను ఆదివారం మున్సిపల్ కౌన్సిలర్లు బి.కళ్యాణ్‌చక్రవర్తి, పురుగుల వెంకన్న, కూరెళ్ల కుమారస్వామిలతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ గనగాని నర్సింహ, మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి పరిశీలించారు. వారి వెంట నాయకులు మర్రి అనిల్, కోమటి మత్స్యగిరి, అన్నందాసు విద్యాసాగర్, దాస్, మల్లయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలి

భువనగిరిటౌన్ : ఆశవర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని నాయకులు కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆశవర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశాన్ని పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు జ్యోతి, పుష్ప, ప్రమీల పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

మోత్కూరు : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పాలడుగు గ్రామంలోని వరి పొలాలు, మామిడి తోటలను పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దడిపెల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, కొంపెల్లి గంగయ్య, సైదులు, కొప్పుల సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లోని పంటను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ కె.నాగార్జున్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బయ్యాని చంద్రశేఖర్, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బయ్యాని రాజు, నాయకులు సజ్జనం మనోహర్, పోచం సోమయ్య, అంజయ్య, మధు, మాసిరెడ్డి, కొణతం వెంకట్‌రెడ్డి, నాగుల సింహాద్రి, కృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

చౌటుప్పల్ : పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం మండల కార్యదర్శి బూర్గ కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మందోళ్లగూడెం, ఎస్.లింగోటం, పంతంగి, నేలపట్ల, చిన్నకొండూర్, కుంట్లగూడెం గ్రామాల్లో వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటపొలాలను ఆదివారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో బొజ్జ బాలయ్య, యాదయ్య, శేఖర్, మధార్, నర్సిరెడ్డి, సత్తిరెడ్డి, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

ఆలేరురూరల్ : అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ అన్నారు.



గుండాల : తుర్కలశాపురంలో పంట పొలాలు పరిశీలిస్తున్న నాయకులు

పట్టణ కేంద్రంలో ఆదివారం ఆ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఆంజనేయులు, గోపాలయ్య, సాయిలు, జానమ్మ, సరళ, పూలమ్మ, హలియా, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

గుండాల : మండలంలో శనివారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి ధ్వంసమైన వరి పొలాలను ఎంపీపీ తాండ్ర అమరావతి ఆదివారం పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, సర్పంచ్ జక్కుల భిక్షమయ్య, ఆల్దా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతాంగానికి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో రాలిపోయిన వరి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి, ఈరసరపు యాదగిరి గౌడ్, ప్రజా ప్రతినిధులు ఏలూరి రాంరెడ్డి, కొర్న నరేష్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, వైస్ చైర్మన్ యాదలక్ష్మి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం

యాదగిరిగుట్ట: టీఎస్‌పీఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీలో ప్రభుత్వం, మంత్రి కేటీఆర్ హస్తం ఉందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : గ్రూపు-1 పరీక్ష పత్రాల లీకేజీకి బాధ్యులైన వారిపై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న గౌడ్, బండారు ప్రశాంత్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : టీఎస్‌పీఎస్సీలో ప్రశ్నపత్రాల లీకేజీని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కోర్‌కమిటీ కన్వీనర్ భారత లవకుమార్, కుక్క కుమార్, పాండు, శశికళ, కీర్తి సంజీవ, బాబు, మల్లేశ్, శ్రీను, బిజిలి కుమార్, సుధాకర్‌రెడ్డి, గణేశ్, కుమార్, దానయ్య పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

ఆలేరురూరల్ : బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంద్రాజు వెంకటేశ్వర్లు, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నీలం వెంకటస్వామి, టౌన్ అధ్యక్షురాలు అనిత, కర్రె అజయ్, పల్లె సంతోష్, సురేష్, ఆంజనేయులు, మురళి, అంజయ్య, నరేష్, సుంకరి విక్రం, జహంగీర్, మహేష్, చందు, సాయి, శ్రీకాంత్ బాలరాజు, నవీన్, రాకేష్, నరేష్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

వలిగొండ : కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, మండల అధ్యక్షుడు పాశం సతి రెడ్డి, ఎంపీటీసీ సామ రాం రెడ్డి, పలుసం సతీష్, గరిసే రవి, రసూల్, ఎడవెల్లి యాదయ్య, కంకల కిష్టయ్య, కుందారపు కొమురయ్య, రాములు, పాలకుర్ల వెంకటేష్, వెంకన్న, సాయి, లింగయ్య పాల్గొన్నారు.

సీబీఐతో విచారణ చేపట్టాలి

రామన్నపేట: ప్రశ్నపత్రాల లీకేజీపై సీబీఐతో విచారణ చేపట్టాలని టీపీసీసీ కార్యదర్శి కొండేటి మల్లయ్య డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు మండల కేంద్రంలో ఆదివారం సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ.జమీరోద్దిన్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, నర్సిరెడ్డి, సంగిశెట్టి బాబు, యజాజ్ హైమద్, శివ, మహ్మద్ జానీ, నోముల లింగస్వామి, ఇంతియాజ్ పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో..

సంస్థాన్ నారాయణపురం: ప్రశ్నపత్రాలు లీక్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ అక్బర్‌అలీ, మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, రాచకొండ రమేష్, ఏపూరి గోపాల్, నేనావత్ లక్ష్మణ్‌నాయక్, జక్కా నాగభూషణ్, మీనుగు గోపాల్, శివయ్య, భిక్షం పాల్గొన్నారు.

అడ్డగూడూరు : గ్రూప్-1 ప్రశ్నపత్రాల లీకేజీకి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్, సోమిరెడ్డి, సత్యనారాయణ, పాండు, సోమన్న, మధు, మల్లేష్, సందీప్‌రెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.

గుండాల : ప్రశ్నపత్రాలు లీక్ చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ధర్నా చేశారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి బీర్ల అయిలయ్య, పీసీసీ మెంబర్ అండెం సంజీవరెడ్డి, యాదగిరి గౌడ్, సర్పంచ్ రాంరెడ్డి, భిక్షం, యాదలక్ష్మి, యాదగిరి, పరశురాములు, వెంకన్న, యాదయ్య, భిక్షం, ఆంజనేయులు, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

వైభవంగా తిరుమలనాథుడి దోపోత్సవం



రామన్నపేట : అగ్ని గుండాల మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని శ్రీ తిరుమలనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ఉదయం చందనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ అర్చకులు కాందూరి లక్ష్మీనారసింహ చార్యులు రాత్రికిస్వామి వారికి దోపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ మచ్చ వసంత శ్రీనివాస్ గౌడ్, అభివృద్ధి కమిటీ నిర్వాహకురాలు మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, వైస్ ఎంపీపీ గౌడుగు శోభ చంద్రమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ రాగుల బల్‌రామ్, మచ్చ శ్రీదేవి చంద్రమౌళి గౌడ్, రంగా రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా అగ్నిగుండాల మహోత్సవం

రామన్నపేట: మండలంలోని వెల్లంకి గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అగ్ని గుండాల మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎర్రోళ్ళ లక్ష్మమ్మ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ రవ్వ అనసూయ, ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, నర్సింహ, సత్తిరెడ్డి, కనుతాల శశిధర్ రెడ్డి, లింగయ్య, స్వామి, నర్సింహ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సంకెళ్ల మైసమ్మ బోనాల జాతర

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఆదివారం శ్రీ సంకెళ్ల మైసమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బత్తుల శ్రీశైలంగౌడ్, పాటి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ దొడ్డి అలివేలు, ఎంపీటీసీ యాదగిరి, ఉపసర్పంచ్ సాయిరామ్, కృష్ణ, మాధవరెడ్డి గరిసె జంగయ్య, పెద్దిరెడ్డి యాదగిరి పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి



పూజలు చేస్తున్న గూడూరు నారాయణరెడ్డి

శ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి కల్యాణం

భువనగిరి : మండలంలోని రాయగిరిలో ఆదివారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, రేణుకాఎల్లమ్మ తల్లి కల్యాణం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట పడమటి జగన్ మోహన్‌రెడ్డి, బాల నర్సింహ, రమేష్ ఉన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే ముస్లింల అభివృద్ధి

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ హయాంలోనే ముస్లింలు అన్ని విధాలా అభివృద్ధి చెందారని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఆదివారం భువనగిరిలోని 13,30,31,32 వార్డుల్లో పాదయాత్ర నిర్వహించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల నిత్యావసర ధరలు పెరిగిపోయి సామాన్యులు బతకలేని విధంగా పరిస్థితి ఉందన్నారు. అంతకుముందు పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, సత్యనారా యణ, శ్రీనివాస్, రఫియోద్దీన్, మహ్మద్ షరీఫ్, బలరాజు, మహ్మద్ మజహార్ పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మోటకొండూర్: మండలంలోని చాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1987-88 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో జక్క రోషిరెడ్డి, పీసరి మంగారెడ్డి, అలీషరీఫ్, గిరిధర్‌రెడ్డి, శ్రీహరి, రవీందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, పూలమ్మ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామన్నపేట: మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బందారపు బాలక్రిష్ణ-పద్మ కుమారుడు తులసీరాం ఊపిరితిత్తుల సమస్యతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆదివారం నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు రూ. 15వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, అయితగోని అజయ్, స్వామి పాల్గొన్నారు.

చెక్కు అందజేత

బీబీనగర్: మండలంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామానికి చెందిన సామ శ్రీలేఖ రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 48వేల చెక్కును ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్, బాలయ్య, సత్యనారాయణ, స్వామి, కాటమయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పోస్టర్ ఆవిష్కరణ

బీబీనగర్: వచ్చే నెల 5న ఢిల్లీలో నిర్వహించనున్న కిసాన్ సంఘ్ ర్యాలీకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రారెడ్డి, నాయకులు శ్రీనివాస్, బాలయ్య, నర్సింహ, రమేష్, సుదర్శన్, సోమయ్య, భాస్కర్, యాదగిరి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పల్లూరి నాగభూషణం ఇటీవల మృతిచెందాడు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్, బీపీఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మిత్రులు రాగుల రాజు, ఉప్పల రమేష్, కాసోజు శ్రీనివాస్, ఆడెపు రాజు, బాలకిషన్, ఝూషవ, సుదర్శన్, లింగంమూర్తి, మల్లేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విభిన్నంగా ఆలోచించాలి

రాజాపేట : విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవాలంటే విభిన్నంగా ఆలోచించాలని ఐటీ ఎంప్లాయ్, ఎగ్జిక్యూటీవ్ లైఫ్ కోచ్ ఆల్ల నగేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు శ్రీ సత్యసాయి సేంవా సంస్థలు రాజాపేట, నెమిల వారి ఆధ్వర్యంలో కేరియర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్ష ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో సేవాదల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నాగరాజు, జిల్లా కోఆర్డినేటర్ టి విజయ్ కుమార్, పునాల సాయి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ప్రేమ్ సాయి, రామచంద్రం, రాజేశ్వర్ గుప్త, సత్యనారాయణ, ప్రవీణ్ గౌడ్, కర్ణాకర్, పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.